# May - 2022

## గుత్తా మునిరత్నం సేవలు చిరస్మరణీయం

- డాక్టర్ శ్రీనివాసులు

**రేణిగుంట మే 6 (ప్రజా న్యూస్):** [illegible]



## యువతకు స్వయం ఉపాధిపై శిక్షణ



డాక్టర్ శ్రీనివాసులు

**రేణిగుంట మే 11 (ప్రభ న్యూస్):** ఉత్సాహవంతులైన 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలు మధ్య గల యువ కులకు స్వయం ఉపాధి కార్యక్రమాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు తెలిపారు. మండ లంలోని కరకంబాడి సమీపంలో గల కృషి విజ్ఞాన కేం ద్రం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ 3 రోజుల పాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తులయిన బిస్కెట్స్, లడ్డూలు, జంతికలు, మాల్టులు, అల్పాహార పదార్థాలు, అనుబంధ ఆహార పదార్థాల తయారీపై శిక్షణా అవగాహన కల్పిస్తారని అన్నారు. శిక్షణకు హాజరైన వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన యువతీ యువకులు ఇతర సమాచారం కొరకు డా.ఎ.వి. శ్రీలత, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త (8074006322)ను సంప్రదించాలని తెలిపారు.

## రైతులకు అందుబాటులో ఎరువులు



సాక్షి Sat, 14 May 2022 https://epaper.sakshi.com/c/68819285

## భూసార పరీక్షలు తప్పని సరి



అవగాహన కల్పిస్తున్న అధికారులు

**వెదురుకుప్పం:** పంటల సాగులో అధిక దిగుబడులు సాధించాలంటే భూసార పరీక్షలు తప్పని సరని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీనివాసులు తెలిపారు. గురువారం మండలంలోని చవన పల్లె, వెదురుకుప్పం, పెరుమాళ్లపల్లెలో భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ భూమి సారవంతంగా ఉండాలంటే పంటల సాగుకు ముందు పరీక్షలు చేసుకోవాలన్నారు. భూమి సారాన్ని తెలుసుకోకుండా పంటలు సాగుచేస్తే సరైన దిగుబడులు రావని తెలిపారు. భూసార పరీక్షలను ప్రయోగాత్మకంగా చేసి రైతులకు వివరించారు. వ్యవసాయాధికారి విజయభాస్కర్, ల్యాబ్ టెక్నీషియన్ ప్రియాంక ఉన్నారు.

సాక్షి Fri, 13 May 2022 https://epaper.sakshi.

ఈనాడు
epaper.eenadu.net

## తుడా అధికారులకు ఔషధ మొక్కల పంపిణీ

**రేణిగుంట, న్యూస్‌టుడే:** తుడా ఉద్యాన విభాగాధికారులకు ఔషధ మొక్కలను పంపిణీ చేసినట్లు రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఇక్కడికి చేరుకున్న తుడా ఉద్యాన అధికారులకు కేవీకే శాస్త్రవేత్త పద్మజ ఔషధ మొక్కలపై అవగాహన కల్పించారు. తుడా ఉద్యానాధికారి మాలతి మాట్లాడుతూ మియావాకి ప్లాంటేషన్‌లో భాగంగా తిరుపతి గజలక్ష్మి లేఔట్‌లో నాటడానికి ఈ మొక్కలను ఉపయోగిస్తామని తెలిపారు. అనంతరం కేవీకే నుంచి 7 వేల మొక్కలను తీసుకెళ్లినట్లు తెలిపారు.



తుడా ఉద్యానాధికారి మాలతికి మొక్కల గురించి వివరిస్తున్న కేవీకే శాస్త్రవేత్త పద్మజ

Date : 19/05/2022 EditionName : ANDHRA PRADESH( TIRUPATI ) PageNo : 04

## తుడా అధికారులకు ఔషధ మొక్కల పంపిణీ

**రేణిగుంట, మే 18 ప్రభాతవార్త:**



తిరుపతి నగర అభివృద్ధి సంస్థ(తుడా) ఉద్యాన విభాగ అధికారులు కరకంబాడి రాస్ కృషి విజ్ఞాన కేంద్రంను సందర్శించి నగరంలో ఔషధ మొక్కల అవగాహన, పెంపకం చేపట్టడానికి సరాకా అశోకా మొక్కలను తీసుకున్నట్లు కేంద్ర హెడ్ డా.ఎస్.శ్రీనివాసులు తెలిపారు. శ్రీనివాసులు ముందుగా వారికి కేవీకే యొక్క కార్యక్రమాలు ఔషధ మొక్కల బోర్డు వారి సహకారంతో చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివిధ రకాల ఔషధ మొక్కలు, వాటి ఉపయోగాలు గురించి వివరించారు. శాస్త్రవేత్త పద్మజ మాట్లాడుతూ సుగంధ మొక్కల బోర్డు వారి సహకారంతో రైతులకు, వివిధ కార్యాలయాలకు ఉచితంగా ఈ మొక్కల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తుడా ఉద్యాన అధికారి మాలతి మాట్లాడుతూ మియావాకి ప్లాంటేషన్‌లో భాగంగా తిరుపతి గజలక్ష్మి లే ఔట్‌లో నాటడానికి మొక్కలు ఉపయోగిస్తామని 7000 సారాకా, అశోకా మొక్కలు తీసుకుని వెళ్లారు.

వార్త Thu, 19 May 2022 https://epaper.vaartha.com/c/68120314

వార్త 3/4

## భూసారపరీక్షలపై రైతులకు అవగాహన

వడమాలపేట, మే 23 ప్రభాతవార్త:



epaper.eenadu.net

Main Edition | TIRUPATI | SUN M



**రైతు ప్రశ్న జవాబు**

**రేణిగుంట, న్యూస్‌టుడే:** రైతులు అడిగిన ప్రశ్నలకు రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు ఇచ్చిన సమాధానం...

**ప్రశ్న:** ఈ ఖరీఫ్‌లో వేసుకోగలిగిన వేరుశెనగ విత్తన రకాలను తెలియజేయండి?

**- చంద్రశేఖర్, రైతు, పెనుమూరు మండలం**

**జవాబు:** ధరణి, ధీరజ్, నిత్యహరిత, కదిరి లేపాక్షి వంటి రకాలను ఈ ఖరీఫ్ సీజన్‌లో విత్తుకుంటే మంచి ఫలితాలు వస్తాయి.

**ప్రశ్న:** చెరకు డ్రిప్ పద్ధతిలో సాగు చేశాను. ఎరువుల యాజమాన్యం తెలపగలరు?

**- నరసింహులు, రైతు, పిచ్చాటూరు మండలం**

**జవాబు:** చెరకు పంటకు 90 కిలోల నత్రజని, 40 కిలోల భాస్వరం, 48 కిలోల పొటాష్‌ను ఎకరా పంటకు వేసుకోవాలి. నాటిన 30 రోజుల నుంచి 120 రోజుల వరకు 10 రోజుల వ్యవధిలో నీక్ళలో కరిగే ఎరువులను డ్రిప్‌లో పంపించాల్సి ఉంటుంది. ఇలా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి.